# ఉండ్రాళ్ళ తద్ది నోము

భాద్రపద బహుళ తదియనాడు నోచుకోను నోము ఉండ్రాళ్ళ తద్ది నోము. ఒకానొక ఊరి రాజుగారి ఉంపుడు గత్తె ఈ ఉండ్రాళ్ళ తద్ది నోము నోచుకోవలనని తలచి రాజునకు ఆ సంగతిని చెప్పింది. అందుకా రాజు ఈ నోమునకు ఏమి కావలెనని తన ఉంపుడు గత్తెను అడిగెను. అందుకా వెలయాలు ఆకు గీకు, కోకా గీకా, పూలూ గీలూ, కావలెనని చమత్కారముగా పలికింది. రాజు తన భటులకు ఆ పదార్థములను తేవలసినదని ఆజ్ఞాపించినాడు వాళ్ళు గీ అను అక్షరంతో గల పదార్థములను తెలేకపోయిరి. ఈ సంగతిని రాజు తన ఉంపుడు గత్తెకు చెప్పగా ఆమె రాజును ఇంతేనా మీ ప్రతిభ అని దెప్పిపొడిచింది.

రాజు తనకు దానోహం అంటున్నందువల్ల తాను అందగత్తెను మేధావిని అన్న అహంకారంవల్ల, తన మాట కొరకు తన పొత్తు కొరకు పువ్విల్లూ రుతూ ఎగబడే విటులజూచి విర్రవీగుతున్న ఆవేశ్య నోముపట్ల చాలా నిర్లక్ష్యం వహించసాగింది. తాను నోము నోచుకోనక పోవడానికి రాజు చేతకాని తనమే కారణమని నినదించ సాగింది. కాలం గడచింది. ఆమె సిరిసంపదలు తరిగినాయి. వేషభాషలు మారాయి. రాజాదరణ పోయింది. ఇలా వున్న ఆమె పరిస్థితినిచూచిన పురోహితుడు నీవు నోముపట్ల చూపిన నిర్లక్షము వల్ల నీకు ఈ దుస్థితి దాపురించినది. కారణమును గుర్తెరిగి ఆ వ్రతమును భక్తితో చెయ్యి నీ పరిస్థితి మారవచ్చని హితభోద చేసినాడు. జ్ఞానోదయమైన ఆ వేశ్య భాద్రపద బహుళ తదియ నాడు తలంటి నీళ్ళు పోసుకొని గౌరీదేవికి అయిదు ఉండ్రాళ్ళు నైవేద్యము పెట్టి వాటిని పేరంటాల్లకు వాయనమిచ్చినది. తదనంతరము ఆయురారోగ్య ఐశ్వర్యములు రాజు అనుగ్రహము కలిగి సుఖముగా జీవించినది.

ఉద్యాపన: భాద్రపద శుద్ధ తదియ ఉషోదయాన తలంటి నీల్లు పోసుకుని తదియ తెల్లవారురఝామున భోజనం చేసి ఆనాటి సాయంత్రం వరకు ఏమి తీసుకోకుండా వుండాలి . చీకటి పడడంతో గౌరీదేవికి పూజచేసి అయిదు ఉండ్రాళ్ళు నైవేద్యం పెట్టాలి అయిదు ఉండ్రాళ్ళు పేరంటాలకు వాయనమివ్వాలి ఇలా అయిదు సంవత్సరాలు చేయాలి. తదుపరి అయిదుగురు ముత్తైదువులకు తలంటి నీళ్ళుపోసి గోరింటాకు ఇచ్చి ఒక్కొక్కరికి పదేసి కుడుములు రవికల గుడ్డ దక్షిణ తాంబూలాలతో వాయనమివ్వాలి.

sakalapoojalu